

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

జిల్లా అదనపు ఎస్పి తూర్పు గోదావరి జిల్లా పోలీస్ శాఖను మరింత బలోపేతం చేసే విధంగా శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కలెక్టర్ మాధవీలత అన్నారు. జిల్లా అదనపు ఎస్పి(అడ్మిన్)గా నియమితులైన ఎస్.ఆర్.రాజశేఖర్ రాజును జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అభినందించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి అదనపు ఎస్పి రాజశేఖర్ రాజు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అదనపు ఎస్పి

అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతుల లేమి

- అవస్థలు పడుతున్న చిన్నారులు
- 40 శాతం అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు
- మెరుగైన వసతులు కల్పించాలని కోరుతున్న చిన్నారుల తల్లిదండ్రులు

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో సరైన వసతులు లేక చిన్నారులు అవస్థలు పడుతున్నారు. పలు అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. మండలంలో మొత్తం 63 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో కనీసం 40శాతం అంగన్‌వాడీ కేంద్రాలను అద్దెభవనాల్లో నిర్వహిస్తున్నారు.

తల్లి ఒడి నుంచి బయలుదేరి బుడిబుడి అడుగులతో అంగన్‌వాడీలోకి అడుగుపెట్టిన చిన్నారులను ఆరోగ్యంగా, ఆహ్లాదంగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత అంగనాడీ కేంద్రాలపై ఉంది. అటువంటి అంగన్‌వాడీ బడులు కనీస వసతుల లేమితో చిన్నారులు మగ్గిపోతున్నారు. అసలే మండుతున్న ఎండలకు, వేడిమికి పెద్దలు సైతం అల్లాడిపోతున్నారు.

అటువంటిది అద్దె గదుల్లో, కరెంటులేక, ఫ్యాన్ లు తిరగక, చిన్నారులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దీనికి ఉదాహరణగా మండలంలోని మోర్త ఎస్‌సి కమ్యూనిటీ హాల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం కోడ్ నెం.137ను చెప్పుకోవచ్చు. ఈ కేంద్రంలో 8 మంది ప్రీ స్కూల్ పిల్లలు, ఏడుగురు గర్భిణులు, బాలింతలు, నెలకోసారి బాలామతం స్వీకరించి 22 మంది పిల్లలు ఉన్నారు. సొంతభవనం లేకపోవడంతో స్థానికంగా ఉన్న ఎస్‌సి కమ్యూనిటీ హాల్లో అంగన్‌వాడీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. పిల్లలు కూర్చునేందుకు కుర్చీలు లేవు. 2018లో నెంబర్.3 పాఠశాల్లో నిర్మించ తలపెట్టిన సొంత భవనం, మధ్యలోనే ఆగిపోయి, నేటికి అతీగతి లేక, పిచ్చి మొక్కలతో నిండి ఉండి, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ఏళ్లు గడుస్తున్నా నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల అలసత్వం, నేతల నిర్లక్ష్యం కారణంగా చిన్నారులు అద్దె గదుల్లో అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం నాడు-నేడు ద్వారా ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు కొత్త రూపును తెచ్చింది. నూతన విధానం ద్వారా ఈ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ స్కూల్ గా మార్పు చేయడం జరిగింది. భవనాలు ఉన్న చోట ప్రీ స్కూల్ నిర్వహణ కొంతమేరకు ఫర్వాలేదు. అద్దె గదుల్లో నిర్వహించే ప్రీ స్కూల్ పరిస్థితులు సమస్యలకు నిలయంగా మారాయి. చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత అధికారులు, పాలకులపై ఉందని, దానిని విస్మరించడం తగదని తల్లిదండ్రులు వాపోతున్నారు. చిన్నారులు ఉల్లాసంగా ఉత్సాహంగా బడికి వెళ్లే వాతావరణం కల్పించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.



మోర్తలో కమ్యూనిటీ హాల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం



మోర్తలోఅసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్‌వాడీ భవనం



విద్యుత్ సరఫరా లేక నిరుపయోగంగా సీలింగ్ ఫ్యాన్

ఎస్‌సి, ఎస్‌టిల రక్షణకు చర్యలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ఎస్‌సి, ఎస్‌టిల రక్షణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డాక్టర్ కె.మాధవీలత స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్‌సి,ఎస్‌టిల(అఘాయిత్యాల నివారణ) చట్టం 1989 పై జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ తొలి సమావేశం జిల్లా ఎస్పి సిహెచ్.సుదీర్ కుమార్ రెడ్డి, ఇతర సమన్వయ శాఖల అధికారులు, కమిటీ సభ్యులతో కలసి జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. కలెక్టరు మాధవీలత మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టిలపై జరిగే అఘాత్యాల నియంత్రణకు నిర్దేశించిన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడంలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం నిబద్ధతతో కూడి పనిచేయాలన్నారు. వారికి సత్వర న్యాయం జరిగే విధంగా చట్టంలో పేర్కొన్న మార్గదర్శకాలను పాటిస్తూ వారికి అండగా నిలుస్తామన్నారు. అన్యాయం జరిగిందని ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఆయా ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి పూర్తి స్థాయిలో పరిష్కారంతో కూడిన న్యాయం జరిగేలా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ఘటనకు సంబందించిన అంశాలపై రెవెన్యూ, పోలీసు అధికారులు సమగ్ర పరిశీలన చేసి నివేదికలు అందజేయాలన్నారు. జిల్లాలో కేసులు వారీగా సమీక్షలు నిర్వహించి తదుపరి సమావేశం నాటికి సంపూర్ణ నివేధిక ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా ఎస్పి సిహెచ్.సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2023 సంవత్సారనికి సంబంధించి ఇప్పటి వరకు 30 కేసులు, 2013-2022 మధ్యలో 29 కేసులు మొత్తం 59 కేసులు తూర్పుగోదావరి జిల్లా ఎస్పి కార్యాలయ పరిధిలో నమోదైనట్లు పేర్కొన్నారు. పెండింగ్ కేసులుకు సంబంధించి ఆయా పోలీసు సర్కిల్ వారీగా పర్యవేక్షిస్తున్నామన్నారు. సంబందిత కేసులు త్వరిత గతిన పరిష్కరించే విధంగా క్షేత్ర స్థాయిలో స్పష్టమైన ఆదేశాలు జారీచేశామన్నారు. సమావేశానికి కన్వీనర్ గా సాంఘి సంక్షేమ శాఖ డిడి యం.సందీప్ వ్యవహరించగా సభ్యులు ఆర్.జాకబ్, ఎస్. చంటిబాబు, టి.బాలు, టి. డేవిడ్ రాజు, ఎ.సునీల్ కుమార్ అధికార సభ్యులు ఐ.సత్య నారాయణ, ప్రత్యేక ప్రాసిక్యూటర్ పిఎస్.ప్రసాద్, డిఆర్ఒ జి. నరశింహులు, అడిషినల్ ఎస్పి ఎస్ఆర్.రాజశేఖరరాజు, ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షణి, డిఎస్‌పిలు సిహెచ్.శ్యామలరావు, ఎ.శ్రీనివాసరావు, యం.భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకత కోసం సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సదుపాయం

రెవిన్యూ శాఖలో మరింత పారదర్శకత కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం రాజానగరం మండలం భూపాలపట్నం రెవెన్యూ గ్రామానికిచెందిన పుణ్య క్షేత్రం సచివాలయాన్ని జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ తో కలిసి కలెక్టర్ సందర్శించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, పౌర సేవలు అందించే సామర్థ్యం పెంచే క్రమంలో గ్రామ సచివాలయాలు ద్వారా ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్‌డిఒ ఎ.చైత్ర వర్షిణి, తహశీల్దార్ పవన్ కుమార్, సచివాలయ కార్యదర్శి పి.గిరీష్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారి వై .బాపిరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-నల్లజర్ల

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పిహెచ్‌సిల్లో అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చిందని గోపాలపురం ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు అన్నారు. నల్లజర్ల పిహెచ్‌సిలో ఆధునికీకరించిన ల్యాబ్ ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ల్యాబ్ ఆధునికీకరణ కోసం ఆర్థిక సహాయం చేసి సహకరించిన నల్లజర్ల సొసైటీ అధ్యక్షులు కారుమంచి రమేష్ ను ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ అభినందించారు. వైద్యాధికారి డాక్టర్ తెల్లం గంగాధరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివద్ధి సలహా కమిటీ అధ్యక్షులు, మండల పరిషత్ అధ్యక్షులు బంకా జయలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యురాలు ముప్పిడి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.**గోపాలపురం** జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఇవ్వనున్నట్లు ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు అన్నారు. మంగళవారం మండలంలో రూ.3 కోట్ల 54 లక్షలు ద్వారా జలజీవన్ మిషన్ ద్వారా పనులు చేసేందుకు శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు.ఎంఎల్‌ఎ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గంలో నాలుగు మండలాలలో రూ.47 కోట్ల 59 లక్షల 61వేలతో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వనన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి సత్య గోవింద్, జెడ్‌పిటిపి సభ్యుడు కె.లలిత, ఎంపిడిఒ శ్రీదేవి, ఆర్డబ్ల్యూఎస్ డిఇఇ ఎన్. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



నల్లజర్ల పిహెచ్‌సిలో ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు

కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక పిహెచ్‌సిలో డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్ ప్రసాద్ అధ్యక్షతన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూన్ 26 నుంచి జులై 16 వ తేదీ వరకు జరిగే లెప్రసీ (ఎల్ సి డి సి) సర్వే లో భాగంగా ఆశాలు, వాలంటీర్లు కలసి ప్రతి ఇంటిని సందర్శించి, కుటుంబంలో ఎవరైనా లెప్రసీ లక్షణాలు కలిగి ఉన్నారా లేదా అని పరిశీలించాలన్నారు. వివరాలు నమోదు చేసుకుని పిహెచ్‌సికి డైలీ రిపోర్ట్ పంపించాలని, కుష్టు వ్యాధిని ముందుగా గుర్తించడం వలన 6 నెలలు ఎండిటి చికిత్స ద్వారా పూర్తిగా తగ్గించవచ్చని డాక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ వైద్యాధికారి డాక్టర్ ఉషా దేవి, పబ్లిక్ హెల్త్ నర్స్ కెడివిఎల్.కుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు జి. శ్రీనివాసు, కె.సుభాషిణి, నాగమణి, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ దినేష్‌కుమార్

'జగనన్న సురక్ష' ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - రాజహేంద్రవరం

ప్రజల అవసరాలను తీర్చుటకై రూపొందించిన "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కమిషనరు పిలుపునిచ్చారు. మంగళవారం ఆనం కళా కేంద్రంలో వాలంటీర్లు, సెక్రటరీలు మరియు పర్యవేక్షణ బృందాలకు నిర్వహించిన అవగాహనా సదస్సు నిర్వహిం చారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల యొక్క అవసరాల కోసం పథకాలు చేపడుతోందన్నారు. కానీ అందుకు అవసరమైన ధవపత్రములు లేక అర్హులైన కొంతమంది ప్రభుత్వ ప్రయోజనాలు పొందలేక పోవుతున్నారని అన్నారు. దీని కోసం అన్ని రకముల ధవపత్రములు మరియు ప్రభుత్వ సేవలను అందించుటకు వచ్చే నెల 1 నుంచి వారంలో 3 రోజుల చొప్పున 5 వారాల పాటు వార్డు సచివాలయముల వద్ద నిర్దేశించిన రోజులలో శిబిరం నిర్వహిస్తారన్నారు. ఇందులో వాలంటీర్లు కీలక పాత్ర వహించాలన్నారు. ప్రభుత్వము చేపట్టిన "జగనన్న సురక్ష" కార్యక్రమం ఉద్దేశ్యాన్ని అవగాహన చేసుకొని జయప్రదం చేయాలన్నారు. అదనపు కమిషనరు పిఎం.సత్యవేణి, డిప్యూటి కమిషనరు జి.సాంబశివరావు, ఆరోగ్య అధికారిణ డా.వినూత్న, అర్బన్ తహశీల్దారు సుస్వాగతం, నగరపాలక సంస్థ అధికారులు, వాలంటీర్లు మరియు సెక్రటరీలు పాల్గొన్నారు.

సంపూర్ణ పోషణే 'బంగారు కొండ' లక్ష్యం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరంరూరల్

చిన్నారులకు సంపూర్ణ పోషణ అందించడమే బంగారు కొండ కార్యక్రమ ధ్యేయమని కలెక్టరు డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణతో కూడిన బలవర్థకమైన ఆహారాన్ని, బాలామతం, కోడిగుడ్లు, ఇతర అనుబంధ ఆహార పదార్థాలను అందించడం జరుగుతోందని ఆమె తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక ఐదు బండ్ల మార్కెట్ సమీపంలో నివాసం ఉంటున్న రేలంగి ఇవాంశిక నివాసానికి కలెక్టరు వెళ్లి బంగారుకొండ కిట్‌ను ఆట వస్తువులను అందించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాధవీలత మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారానికి అదనంగా అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యంతో అందజేయాలని సంకల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పౌష్టికాహారం లోపం ఉన్న 1283 మంది పిల్లలను గుర్తించి దత్తత తీసుకునే ప్రక్రియను చేపట్టామన్నారు. 6 మాసాలు పాటు పౌష్టికారాన్ని అందించడం ద్వారా ఆ చిన్నారుల్లో తగిన ఎదుగుదల, పెరుగుదల వచ్చేలా వ్యక్తిగత పర్యవేక్షణ భాధ్యతలను ఆయా బాల మిత్రలు తీసుకుంటారన్నారు. ఇందుకోసం జిల్లాలో 6 నెలలు నిండి 6 సంవత్సారాల్లోపు పిల్లలను గుర్తించామని కలెక్టరు తెలిపారు. ప్రతి బుధవారం బాలమిత్రలకు సంబంధిత దత్తత తీసుకొన్న బంగారుకొండ చిన్నారుల ఇంటికి వెళ్లి ఆ పిల్లల అందించిన ఆహార పదార్థాల వివరాలు, ఆరోగ్య వివరాలు పర్యవేక్షిస్తారన్నారు. ఇందులో భాగం ప్రతినెల రూ.500 ఆరు మాసాలు పాటు చిన్నారుల సంరక్షణ కొరకు సేకరించి డిపాజిట్ ద్వారా ప్రతి నెల బాల మిత్రలు ద్వారా చిన్నారుల కుటుంబ సభ్యులకు పౌష్టికాహారపు కిట్లను అందిస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు రేలంగి ఇవాంశిక తల్లి ప్రత్యూషతో మాట్లాడుతూ బంగారుకొండ కిట్ ద్వారా అందించిన పౌష్టికాహా రాన్ని వారికి మాత్రమే అందించాలన్నారు. కలెక్టరు వెంట ఐసిడిఎస్ పీడీ కె.విజయకుమారి తదితరులు ఉన్నారు. **రాజమహేంద్రవరం** పోషకాహారం లోపం గల పిల్లలను దత్తత తీసుకొని ప్రభుత్వం నిర్దేశించిన పౌష్టికాహారాన్ని అందించాలని ప్రజలకు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం పోషకాహార లోపం గల పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేయుటకు బంగారుకొండ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఈ పథకం ద్వారా దత్తత తీసుకున్న పిల్లలను ఆరు నెలల పాటు ప్రభుత్వం నిర్దేశించిన పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. కమిషనర్ దినేష్‌కుమార్ గోరక్షణపేటలో నివశించుచున్న షేక్‌ఫారూక్‌ను మరియు కమిషనర్ సతీమణి సౌమ్య దినేష్‌కుమార్ గోపాల్‌నగర్ పుంతలో నివశించుచున్న కొవ్వాడ దీక్షితను దత్తత తీసుకున్నారు.మంగళవారం దత్తత తీసుకున్న పిల్లల ఇళ్లకు వెళ్లి వారికి పోషకాహార కిట్లు అందజేశారు. **కడియం** పోషకాహారలోపం, రక్తహీనతతో సరైన ఎదుగుదల, బరువు లేకుండా అనారోగ్యాంగా కనిపిస్తున్న 5 సంవత్సరాల లోపు చిన్నారులను అంగన్‌వాడీల ద్వారా గుర్తించి, వారికి మెరుగైన పోషకాలు అందించి పూర్తిస్థాయి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రవేశపెట్టిన బంగారు కొండ కార్యక్రమాన్ని స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు రూరల్ వైసిపి కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చందన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రథమంగా తూర్పుగోదావరి జిల్లాలో ఈ పథకాన్ని కలెక్టర్ కె.మాధవీలత ప్రత్యేక చొరవతో ప్రారంభించడం, దీనికి అధిక సంఖ్యలో ఉద్యోగులు, రాజకీయ నాయకులు స్పందించి ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమన్నారు. అనంతరం మండలంలో గుర్తించిన 45 మంది చిన్నారులకు "బంగారు కొండ" పోషకాల కిట్లను అందజేశారు. "బాలమిత్ర" లుగా పిలువబడే దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుజాత, ప్రత్యేక అధికారి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కడియంలో బంగారు కొండ కిట్ అందజేస్తున్న చందన నాగేశ్వర్



బంగారు కొండ కిట్ అందజేస్తున్న కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత

దుళ్లలో తీరిన తాగునీటి ఇబ్బందులు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని దుళ్ల గ్రామంలో ప్రజలకు త్రాగునీటి కష్టాలకు చెక్ పడింది. తాగునీటిని అందించే కుళాయిలు ఉన్నప్పటికి ఇటీవల విద్యుత్ సరఫరా హెచ్చు తగ్గులతో తరచూ ట్యాంక్ ల వద్ద మోటార్లు రిపేరు కు రావడంతో రోజుల తరబడి తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో ఈ ప్రాంత ప్రజల సమస్యను దష్టిలో ఉంచుకుని రూ.వేలు వెచ్చించి , సిలెండర్ తో కూడిన నూతన చేతి పైపును ఏర్పాటు చేశారు. ఈ బోరును మంగళవారం సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఉప సర్పంచ్ తోకల శ్రీనివాస్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు తాతపూడి బాబి, జిలగం గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

కె.సావరంలో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-ఉండ్రాజవరం


రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ సేవలు మండలంలోని కె.సావరం గ్రామ సచివాలయంలో మంగళవారం ప్రారంభించినట్లు తహశీల్దార్ జి.కనకరాజు తెలిపారు. దీనిలో భాగంగా గ్రామస్తులకు సంబంధించిన డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి, సంబంధిత డాక్యుమెంట్లను వారికి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తణుకు సబ్ రిజిస్ట్రార్ కష్ణంరాజు మాట్లాడుతూ ఇంటి స్థలాలు, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, వీలునామా, దత్తత, వంటి సేవలన్నీ సచివాలయం ముంగిట్లోనే పొంద వచ్చని తెలిపారు. వీటితోపాటు ఇసినకలు, మార్కెట్ విలువల సహాయాలు, వివాహ రిజిస్ట్రేషన్లు మొదలైన సేవలు గ్రామంలోని పొందే అవకాశం ఉన్నందున అవసరమైన గ్రామ ప్రజలు వీటిని పొందవచ్చన్నారు. సబ్ రిజిస్ట్రార్‌గా పంచాయతీ కార్యదర్శి ఎండి.హసన్ జానీ వ్యవహరిస్తారని కృష్ణంరాజు తెలిపారు.

బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి -గోకవరం

గోకవరం గ్రామానికి చెందిన పొట్నూరి మురారి ఈనెల 13న మతి చెందాడు. మృతి కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా రూ.లక్ష బీమా మంజూరు అయిందని ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు మంగళవారం మట్టి ఖర్చులు నిమిత్తం మురారి భార్య పొట్నూరి కాంతమ్మకు రూ.10వేలు నగదు ఎంపిపి చేతులు మీదుగా అందజేశారు మిగిలిన రూ.90వేలు కాంతమ్మ బ్యాంకు ఖాతాకు జమ అవుతుందని ఎంపిపి తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుంకర వీరబాబు ఎంపీటీసీ రాంప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



తిరుమలాయపాలెం ఘటనపై న్యాయ విచారణకు డిమాండ్

ప్రజాశక్తి -గోకవరం

తిరుమలాయపాలెం ఘటనకు కారకులైన వారిపై న్యాయ విచారణ చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు రాంబాబు డిమాండ్ చేశారు. మండలంలోని తిరుమలయపాలెం గ్రామంలో పోలీసులు అగ్రకుల పెత్తందారులు కలిసి దళిత పేటలో దళిత మహిళలపై చేసిన దాడులలో కాళ్ళు విరిగిన నలుగురు మహిళలను మంగళవారం రాంబాబు పరామర్శించారు. దళిత మహిళలపై పోలీసులు గ్రామపెత్తందారులు దాడులు, అంబేద్కర్ విగ్రహం తొలగింపు నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు ఆయన మాట్లాడుతూ ం ప్రభుత్వం దళితులకు రక్షణ కల్పించి, తొలగించిన స్థానంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని రాంబాబు డిమాండ్ చేశారు. గాయపడిన దళిత మహిళలకు వైద్యశాల అందించాలన్నారు. కార్యక్రమంలో డివైఇఐ నాయకులు గారపాటి ప్రసన్న కష్ణ, జె.జయ రాజ్ శ్రీనివాస్, ఎడ్ల సుధాకర్, జి.మణికంఠ సోమరాజు యువకులు పాల్గొన్నారు.



బాధితురాలిని పరామర్శిస్తున్న రాంబాబు

క్రీడా పాఠశాల్లో ప్రవేశానికి ఎంపిక

ప్రజాశక్తి -దేవరపల్లి

రాష్ట్ర స్పోర్ట్స్ ఆధారటి ఆదేశాను సారం వైఎస్ఆర్ జిల్లా కడప రాష్ట్ర క్రీడా పాఠశాల్లో ప్రవేశం కొరకు ఎంపికలు నిర్వహిస్తున్నట్టు దేవరపల్లి ఎం. పిడిఒ డిబిఆర్.కష్ణంరాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 21న ఉదయం 9గంటలకు దేవరపల్లి లో అంబటి సత్యనారాయణరావు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఎంపికలు నిర్వహిస్తామన్నారు.ప్రస్తుతం 4,5 తరగతులు చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఒ.నాగరాజు 9866665207 నెంబర్‌ను సంప్రదించగలరని తెలిపారు.

ఎంఇఓలను కలిసిన యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-తాళ్లపూడి

కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తాళ్లపూడి మండల ఎంఇఒ-1 వై. సత్యనారాయణ, ఎంఇఒ-2 సిహెచ్.నెహ్రూ జీలను మండల యుటిఎఫ్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మనోజ్ కుమార్ మండల శాఖ అధ్యక్షులు క్రాంతి ఆధ్వర్యంలో యుటిఎఫ్ నాయ కులు, ఉపాధ్యాయులు బి.విజయబాబు, ఎం.రాజ కుమారి, టివి.రమణ తది తరులు పుష్పగుచ్ఛలాను ఎంఇఒలకు అందజేశారు.



ఎంఇఒ-1సత్యనారాయణ, ఎంఇఒ-2నెహ్రూజీకి పుష్పగుచ్ఛాలను అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

గోపాలపురం ఎంఇఒ-2గా మహేశ్వరరావు

ప్రజాశక్తి-గోపాలపురం

మండలం రెండవ మండల విద్యాశాఖ అధికారిగా ఆకుల మహేశ్వరరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కాలమండలం దొడ్డనపూడి హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు గా పనిచేసి పదోన్నతి పై రెండవ ఎంఇఒగా ఎంఇఒ జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టారు. మండలంలోని పలువురు ఉపాధ్యాయులు మహేశ్వరరావును సత్కరించి ఆయనకు స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి, జిల్లాలో మండలాన్ని మొదటి స్థానం నిలబడేందుకు కృషి చేస్తానని అన్నారు. అత్యుత్తమ ఫలితాలు విద్యార్థిని విద్యార్థులు సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సక్రమంగా విద్యార్థులకు అందేదుకు అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సనపాల రాజశేఖర్, కొండేపాటి శ్రీనివాస్, ఆరుగొలను జానుబాబు, జి. వెంకటేశ్వరరావు, రత్న కుమారి, తదితరులు పాల్గొన్నారు.



ఎంఇఒ-2 మహేశ్వరరావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

కడియం ఎంఇఒ-2గా నాగేశ్వరరావు

కడియం కడియం మండల విద్యాశాఖాధికారి-2 గా నియమి తులైన ఏడిద నాగేశ్వరరావు మంగళ వారం మండల విద్యా వన రుల కేంద్రం నందు ఎంఇఒ వి.లజపతి రాయ్ ను మర్యాద పూర్వకంగా కలిసి బాధ్యతలు చేపట్టారు. ఆలమూరు మండలం చెముడులంక జెడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎంగా నాగేశ్వరరావు పనిచేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావును ఎంఇఒ వి.లజపతిరాయ్ , ఎంఆర్‌సి సిబ్బంది వెంకట రమణ, రమణమూర్తి, షేక్ కిషన్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, చినరాజు సత్కరించారు.

మలేరియ మాసోత్సవ అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-చాగల్లు

బ్రాహ్మణగూడెం పిహెచ్‌సి నందు మంగళవారం మలేరియ మాసోత్సవం సందర్భంగా గ్రామంలో మలేరియను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మురుగు గుంటలు లేకుండా, దోమల తెరలు వాడాలి దోమలు కుట్టకుండా పాటించాల్సిన జాగ్రత్తలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పిఆర్ఎల్.దేవి తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్. శ్రీనివాస్, ఎం.రాజశేఖర్, డివి.రామకృష్ణ, పి.శ్రీనివాస్, వి.పద్మ, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గోదావరిలో దూకి యువకుని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి -మామిడికుదురు

కొమరాడకు చెందిన యువకుడు చెల్లింగి నాగ ప్రసాద్ మంగళవారం పాశర్లపూడి వారధి పైనుండి వైనతేయ నదిలోకి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న నగరం ఎస్ఐ షేక్ జానీ బాషా తన సిబ్బందితో నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. నాగ ప్రసాద్‌కు భార్య, కుమారుడు ఉన్నారు. తాపీ మేస్త్రీగా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషంచేవాడు. ఆర్థిక పరమైన ఇబ్బందులు, కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నం పాల్పడినట్లు పలువురు భావిస్తున్నారు.

లారీని బైకు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-గోపాలపురం

లారీని బైకును ఢీకొని ఇద్దరు యువకులు గాయపడిన సంఘటన గోపాలపురం బైపాస్ రోడ్‌లో మంగళవారం చోటు చేసుకుంది. దేవరపల్లి మండల కొత్తగూడెం గ్రామానికి చెందిన ప్రగడ భూపతి సందీప్ కుమార్, సంఘ నేటి సాయిధర్మ తేజ స్నేహితులతో కలిసి జంగారెడ్డిగూడెం మద్ది ఆంజనేయ స్వామి గుడికి వెళ్లి దైవ దర్శనం చేసుకుని తిరిగి వస్తున్నారు. గోపాలపురం బైపాస్ రోడ్డులో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వీరి బైకు ఢీకొట్టడంతో వీరిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు.

మందుబాబుల తోపులాట ఒకరు మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

అధికంగా మద్యం సేవించిన ఇద్దరు మందుబాబుల మధ్య తోపులాట ఒకరి ప్రాణాన్ని బలి తీసుకుంది. కోరంగి ఎస్ఐ పిశ్రీనివాస్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. యానాం కురసంపేట గ్రామానికి చెందిన నిమ్మకాయల సురేష్ (48) జార్జిపేట నివాసి దాసరి నాగరాజు యానాం సరిహద్దులో పాత వంతెన సమీపంలో కూర్చుని మద్యం సేవించారు. మద్యం మత్తులో ఉన్న ఇద్దరూ వెటకారాలు ఆడుకుంటూ తోసుకోవడంతో సురేష్ అదుపు తప్పి వెనక్కి పడి పోయాడు. ఈ ఘటనలో సురేష్ తలకు తీవ్ర గాయం అయింది. స్థానికులు హుటాహుటిన యానం జిజిహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. సురేష్‌కు భార్య, ముగ్గురు సంతానం. మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

మద్యం బాటిల్స్ స్వాధీనం

ప్రజాశక్తి-గోపాలపురం

బైకుపై మద్యం బాటిల్స్ తరలిస్తున్న ఇద్దరురిపై కేసు నమోదు చేసి మద్యం బాటిల్ సీజ్ చేసినట్లు సిఐ డి.సుధ తెలిపారు. గోపాలపురం శివారులో కోడిగుడ్ల అట్ల ఫ్యాక్టరీ వద్ద కొత్తపల్లి కుమార్ రాజేష్, దొండ్రు మంగరాజు నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం బాటిల్స్ తరలిస్తుండగా అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, పుష్ప, గిరిబాబు పాల్గొన్నారు.

నారుమడి, విత్తన శుద్ధిలో మెలకువలు అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రస్తుత సార్వా సీజన్‌లో వరి పండించే రైతులు నారుమడి తయారీలో, విత్తన శుద్ధిలో మెలకువలు పాటించాలని వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ పి.మునిరామయ్య, డాక్టర్ సిహెచ్‌వి.నరసింహారావు తెలిపారు. విత్తన శుద్ధి తర్వాతనే నాటాలన్నారు. కిలో విత్తనానికి కార్బన్డిజం 25 శాతం, మాన్కోజిబ్ 50 శాతం మిశ్రమానికి శిలీంధ్ర నాసిని రెండు గ్రాములు చొప్పున లీటర్ నీటికి కలిపి కిలో విత్తనానికి పట్టించాలన్నారు. పొడి విత్తన శుద్ధికైతే శిలీంధ్ర నాసినిని నాలుగు గ్రాములు చొప్పున వినియోగించాలన్నారు. నారు మడిని 12 నుండి 15 రోజుల వ్యవధిలో మూడు దఫాలు దమ్ము చేసి చదును చేయాలన్నారు.

జన జాగృతి సభ విజయవంతానికి వినతి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఎంఆర్‌పిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించే జన జాగృతి సభను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. స్థానిక పెన్షన్ లైన్‌లో జన జాగతి సభ పోస్టర్‌ను జిల్లా నాయకులు వల్లూరి నాని ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ లక్ష్యాలను సాధించేందుకు సిద్ధం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిడిపి స్టాలిన్, వల్లూరి సత్యవతి, కొమ్ము చినబాబు, పైడిమల్ల జాషువా, నందిక చక్రం, ముప్పిడి భూలక్ష్మి, మిరియాల సాగర్, మల్లెల మహేష్, ఎండుగపల్లి రవికుమార్, వేలంగి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు


గవర్నర్ తమిళ్‌సైతో మాట్లాడుతున్న స్పీకర్, ఎంఎల్ఎ

హైవేలో మద్యం దుకాణాలు మూసివేయాలి

ప్రజాశక్తి - యానాం

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు యానాం పరిధిలోని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న మద్యం దుకాణాలను తక్షణమే మూసివేయాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ లెఫ్టినెంట్ గవర్నర్ తమిళ్‌సై సౌందర్య రాజన్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం స్పీకర్ సెల్వంతో కలిసి గవర్నర్ తమిళ్‌సైకు పలు సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అశోక్ మాట్లాడుతూ యానాంలో విచ్చలవిడిగా మద్యం దొరకడం వల్ల అతిగా తాగుడికి బానిసై వందలాది అమాయకులు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. యానాంలో మద్యం దుకాణాల పర్మిట్లు అధికంగా ఉన్నాయని వాటిని తగ్గించాలని కోరారన్నారు. ఇప్పటికే పుదుచ్చేరికి సంబంధించి సుప్రీంకోర్టు జాతీయ రహదారుల్లో 500 మీటర్ల లోపు మద్యం దుకాణాలు ఉండకూడదని ఆదేశించిందన్నారు. తక్షణమే యానాంలో దుకాణాలు తొలగించాలన్నారు. మూతపడిన రీజెన్సీ పరిశ్రమ, ఇతర ఫ్యాక్టరీలను తెరిపించి యానాంలో ఉన్న కార్మికులను, నిరుద్యోగ యువతను ఆదుకోవాలని కోరారన్నారు.

యానాం మీదుగా పవన్ కల్యాణ్ రోడ్‌షో

ప్రజాశక్తి - యానాం

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాకినాడ వారాహి యాత్రను ముగించుకుని యానాం బైపాస్ మీదుగా ముమ్మిడివరం చేరుకున్నారు. ఈ నేపథ్యంలో బైపాస్ జంక్షన్ యానాం ముఖ ద్వారం వద్ద రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేశారు. హారతులతో మహిళలు ఘన స్వాగతం పలికారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి అభిమానులు ఆయన కోసం ఎదురు చూశారు. పవన్ కళ్యాణ్ రాకతో అభిమానుల్లో సందడి వాతావరణం నెలకొంది.

డ్రైన్‌ల నిర్వహణపై ఎంఎల్‌ఎ ఆగ్రహం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మున్సిపాల్టీలో డ్రైన్‌ల నిర్వహణ అస్తవ్యస్తంగా అధ్వానంగా ఉందని పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా వైసిపి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రానున్న కాలంలో పరిష్కరించేందుకు వీలుగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజల్లోకి వెళుతున్నట్లు తెలిపారు. సామర్లకోట పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఐదు తూముల వరకు మేజర్ డ్రైన్ పూడికతో నిండిపోగా మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా వైసిపి పాలనలో తమ పార్టీ ప్రతిపక్షంగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తుందన్నారు. దారిలో భాగంగానే ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు ప్రజలకు వెళ్లి సమస్యలను గుర్తించి వాటిపై ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. దానికిగాను రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా విభజించి ఐదుగురు ఇన్‌ఛార్జిలను వాటిపై నియమించినట్లు చెప్పారు. తనకు వచ్చిన జోన్‌లో భాగంగా 34 నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. ఆ నియోజకవర్గాలన్నిటిలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని నివేదిక తయారు చేయనున్నట్లు చెప్పారు. పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ఈ కార్యక్రమాన్ని జులై ఆరో తేదీన చేపడుతుండగా దానికి తగిన ఏర్పాట్లు ఇప్పటికే పార్టీ నుంచి చేస్తున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా సామర్లకోట పట్టణం అంతటి నుంచి వచ్చే వ్యర్థ, మురిగి జలాలు ఏలేరు డ్రైన్‌లో కలిసేందుకుగాను ఇటీవల తుపాను కారణంగా మేజర్ డ్రైన్‌లో చెట్లు విరిగిపడి నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉండగా వాటిని తక్షణమే తొలగించాలని, దానిపై నిర్లక్ష్య వైఖరిని వీడాలని ఎంఎల్‌ఎ డిమాండ్ చేశారు. సామర్లకోట - పెద్దాపురం పట్టణాలకు ప్రధాన తాగునీటి వనరుగా ఉన్న గోదావరి కాలువలో పలు గ్రామాలకు చెందిన డ్రైనేజీ, వ్యర్థ జలాలు కలుస్తూ ప్రమాదకరంగా మారుతున్నందున వాటిని అరికట్టాలన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో గోదావరి జలాలను ఎంతో పవిత్రంగా కాపాడి తాగునీటి కోసం ఫిల్టర్ బెడ్ చెరువులు నింపేవారమని, ప్రస్తుతం ఆ జలాలు వ్యర్థ జలాలతో కలిసి హానికరంగా మారుతున్నాయని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, తాతపూడి కృష్ణబాబు, బలుసు వాసు, గొల్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మను దర్శించుకున్న దొరబాబు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు మరిడమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామ్మోహనరావు దొరబాబుకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వృద్ధుల సమస్యలపై పవన్‌కు వినతి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

స్థానిక హోలికన్ ట్రైమ్స్ క్లబ్‌లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహించిన సమావేశంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు వద్దుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడంతో వద్దుల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. పిల్లలు దూరప్రాంతాలలో ఉద్యోగాలు చేయడంతో ఒంటరిగా జీవిస్తున్నారన్నారు. వద్ధాప్యం కారణంగా ఆర్థిక సమస్యలతో పాటు ఆరోగ్య సమస్యలతో కూడా సతమతమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ పాల్గొన్నారు.

అడబాలకు ఉత్తమ పురస్కారం

కాకినాడ రూరల్ : బోట్ క్లబ్ వాకర్స్ సంఘ అధ్యక్షునిగా చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా వాకర్స్ ఉత్తమ అధ్యక్షుడిగా అంతర్జాతీయ వాకర్స్ సంఘం అందించిన పురస్కారాన్ని పవన్ కళ్యాణ్ ద్వారా అడబాల అందుకున్నారు. స్థానిక హోలికాన్ ట్రైమ్స్ క్లబ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందుకున్నట్లు అడబాల తెలిపారు. ఆరోగ్య సదస్సులు, వైద్య శిబిరాలు నిర్వహించినందుకు పురస్కారం లభించిందన్నారు.

వైసిపి విద్యా విభాగం అధ్యక్షునిగా అనిల్

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

వైసిపి కాకినాడ జిల్లా విద్యా విభాగం అధ్యక్షునిగా సర్పవరం గ్రామానికి చెందిన పూసల అనిల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు క్యాంపు కార్యాలయంలో ఆయనను కలుసుకుని కతజ్ఞతలు తెలిపారు. అనంతరం డైనమిక్ డైరెక్టర్ కురసాల కళ్యాణి కష్ణను నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, గాలి దేవర బాలాజీ కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కురసాల కళ్యాణ కృష్ణ మాట్లాడుతూ ఇచ్చిన పదవిని సద్వినియోగం చేసుకుని పార్టీ


కన్నబాబుతో అనిల్

అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సారా రాజేష్, బొండాడ పండు, మాత వెంకటరమణ, దాసరి రామచంద్రరావు, జగన్, జి.రాజేష్, బన్ను, పూసల సత్యనారాయణ, ఇంజరపు నైస్, పి.నరేష్ బాబు పాల్గొన్నారు.

ఎంపిపి రాజ్యలక్ష్మి ఫిర్యాదుపై విచారణ

రౌతులపూడి : ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మిపై ఇటీవల తనపై ఆమె పార్టీ అయిన వైసిపికే చెందిన నాయకులు దాడి చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో డిఎస్‌పి బి.అప్పారావు మంగళవారం విచారణ చేపట్టారు. దాడికి సంబంధించిన వివరాలను స్థానికులు, సాక్షులను అడిగి తెలుసుకున్నారు. దాడి జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని డిఎస్‌పి అప్పారావు తెలిపారు.

దొరబాబును కలిసిన ఎంఇఒలు

సామర్లకోట రూరల్ : కొత్తగా సామర్లకోట, పెద్దాపురంలో రెండో ఎంఇఒలుగా నియమితులైన పి.పుల్లయ్య, ఎస్ఆర్‌కె.చౌదరి మంగళవారం ఎపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజక వర్గం వైసిపి ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. సామర్లకోట క్యాంప్ కార్యాలయంలో వారు దొరబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జలజీవన్‌తో ప్రతి ఇంటికీ రక్షిత నీరు

ఆలమూరు : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి రక్షితనీరు అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకొంటున్నామని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డిఎల్‌వి.నరసింహారావు, ఎంపిడిఒ కె.జాన్ లింకన్, ఆర్‌డబ్ల్యూస్ జెఇ ఎం.పోచమ్మ అన్నారు. జొన్నాడ గ్రామ సచివాలయంలో మంగళవారం సర్పంచ్ కట్టా శ్రీనివాస్ అధ్యక్షతన పథకం అమలుపై అవగాహనా సదస్సు వారు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ముందుగా పథకం తీరుతెన్నులపై సమీక్షించారు. ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు పరిచేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. దీంతో గ్రామంలో తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో అరికట్ట వచ్చని వారు తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో ఉపయోగించే నీటిని పరీక్షించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఎఫ్ డబ్ల్యూఎస్ టీం లీడర్ ఎన్.చిట్టిబాబు, చాంద్ ఎన్‌జిఒ భాస్కరావు, కృష్ణ మోహన్, మాజీ సర్పంచ్ డి.దొరబాబు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పాలన గాడి తప్పింది

ప్రజాశక్తి-కోటనందూరు

రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందని టిడిపి తుని నియోజకవర్గ ఇన్చార్జ్ యనమల దివ్య అన్నారు. మంగళవారం హెచ్.కొత్తూరులో మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రకటించిన మేనిఫెస్టోను ప్రతి ఇంటికి వివరిస్తూ ముందుకు సాగారు. ప్రజా సమస్యలను వింటూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యనమల కష్ణుడు, యనమల శివరామకృష్ణ, పోలనాటి


కొత్తూరులో పర్యటిస్తున్న యనమల దివ్య

శేషగిరి, మోతుకూరి వెంకటేష్, కొండ్రు నాగేశ్వరరావు, సుర్ల లోవరాజు, ఉలికి సూరిబాబు, కె.నాగ సత్యనారాయణ, గాది వరహాల బాబు, రాంబాబు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పాత పెద్దాపురంలో మూడు రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమై నిరాశ్రయులైన కుటుంబాన్ని మంగళవారం హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పరామర్శించారు. అనంతరం ఆయన రూ.10 వేలు ఆర్థిక సాయంతో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. స్థానిక బొమ్మ యూత్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.ఐదు వేల నగదు, బియ్యం బస్తాలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మల్లి బాబు, శ్రీధర్, అరవింద్ నాయుడు, జగత్ తేజ, రాంబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.